19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 14 జనవరి 2025 పేజీలు : 8


### కెసీఆర్ క్షమాపణ చెబితే

## రాజీనామా చేయడానికి సిద్ధం : ఎమ్మెల్యే సంజయ్

**చురకలు విలేఖరి కరీంనగర్, జనవరి, 13:** దూషించి నెట్టేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ డిమాండ్ చేశారు. గతంలో పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిన కేసీఆర్ క్షమాపణ చెబితే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశంలో కౌశిక్ రెడ్డి వ్యవహరించిన తీరుపై స్పీకర్ కు ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే సంజయ్ కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి అనుచరులతో కలిసి పోలీస్ స్టేషన్ కు చేరుకున్న ఎమ్మెల్యే సంజయ్ తో అనుచరులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కౌశిక్ రెడ్డికి బెదిరించడం అలవాటని ఎమ్మెల్యే కాకముందే అతనిపై అనేక కేసులు ఉన్నాయని తెలిపారు. ప్రజా సమస్యలపై సమావేశంలో మాట్లాడాలనుకుంటే కౌశిక్ రెడ్డి ఆటంకం కలిగించాడని, తన స్వేచ్ఛను హరించే హక్కు అతనికి ఎక్కడిదని ప్రశ్నించారు. అభివృద్ధి సంక్షేమాన్ని కాంక్షించే కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నానని చెప్పారు. గతంలో బిఅర్ఎస్ లో చేరిన వారిచే కేసిఆర్ రాజీనామా చేయించారా అని ప్రశ్నించారు. గతంలో జరిగిన పరిణామాలపై కెసిఅర్ క్షమాపణ చెబితే తాను రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు.నన్ను అనే ముందు కౌశిక్ రెడ్డి ఎన్ని పార్టీలు మారారో తెలుసుకోవాలన్నారు.

# సిరుల పండుగ సంక్రాంతి





- సంక్రాంతి మన దేశంలో జరుపుకునే పెద్ద పండుగ
- నేడు సంక్రాంతి

**జబ్బార్ ఖాన్ చురకలు ప్రతినిధి, కమాన్ పూర్:** మన దేశంలోనే సంక్రాంతి పండుగ ప్రత్యేకత విశిష్టత కూడుకున్న పండుగ. సంక్రాంతి పండుగను సిరుల పండుగ అని కూడా అంటారు. మంగళవారం సంక్రాంతి సంబరాలు అంబరాన్ని తాకనున్నాయి. కొత్త అల్లుళ్లతో, కోడిపందాలతో, రుచికరమైన వంటకాలు, రంగుల హరివిల్లు లాంటి రంగవల్లులు, గాలి పతంగులతో సంక్రాంతి పండుగ సంబరాలు జరుపుకొనున్నారు. చరిత్రలో ఈ పండుగకు అత్యంత విశిష్ట కూడా ఉంది శ్రీనాథ కవిసార్వ భౌముడు దీనిని 'పెను బండువు' అని సంబోధించడం జరిగింది. సంక్రాంతి అంటే– 'చేరుట' అని అర్థం. సూర్యుడు నెలకోసారి ఒక్కో రాశిలోకి చేరుతుంటాడు. సూర్యుడు మేషాది ద్వాదశ రాశుల్లో సంచరిస్తూ మొదటి రాశినుంచి తర్వాత రాశిలో ప్రవేశించడమే 'సంక్రాంతి'. అయితే, సంవత్సరంలో పన్నెండు సంక్రాంతులు వస్తాయి. అయినప్పటికీ మకర సంక్రాంతి ప్రత్యేక విశిష్టత కలిగి ఉన్నది. సూర్యుని దివ్య యాత్రల్లో ప్రధాన ఘట్టాలలో మేష, తుల, మకర సంక్రమణలు ముఖ్యమైనవి. సూర్యుడు మకర రాశి చేరగానే ప్రకృతిలో అనేక మార్పులు కలుగుతాయి. ఆ మార్పుల చైతన్యమే 'మకర సంక్రాంతి'లో కనుపిస్తుంది. సంవత్సరాన్ని రెండు ఆయనములుగా మనం విభజించుకుంటున్నాం. కటక సంక్రమణం నుంచి మకర సంక్రమణం వరకూ దక్షిణాయనం, మకర సంక్రమణం నుంచి కటక సంక్రమణం వరకూ ఉత్తరాయణం. ఉత్తరాయణము దేవతా పూజకు, దక్షిణాయనము పితృదేవతారాధనకు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఉత్తరాయణం ప్రారంభ మయ్యే మకర సంక్రాంతి నుంచి ప్రకృతి రమణీయం గా ఉంటుంది. పాడి పంటలు సమృద్ధిగా ఇళ్ళకు చేరుకుంటాయి. పశుపక్ష్యాదులు ఆనందంగా కనుపిస్తాయి. వాస్తవానికి మన దేశంలో ప్రాకృతిక జీవనం అద్భుతం గా కనుపించేది ఈ పండుగ తరుణంలోనే సూర్యుడు ధనూరాశి నుంచి మకర రాశికి ప్రవేశించగానే మకర సంక్రాంతి వస్తుంది.

**సంక్రాంతి పండుగ పల్లె ప్రజలను ఆనందంగా ఉంచే పండుగ**

పిల్లల్ని, పెద్దల్ని, ముఖ్యంగా –2లో





## సొంత గ్రామానికి వస్తు కానరాని లోకాలకు

- రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 13 :** సంక్రాంతి పండగ కోసం పట్నం నుండి ఇంటికి తిరిగి వస్తుండగా కారు ప్రమాదం తో ఆ ఇంట విషాదం నెలకొంది. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని అంబేద్కర్ నగర్ కు చెందిన గిన్నారపు సతీష్ కుటుంబం హైదరాబాద్ లో ఓ ఫంక్షన్ కు హాజరయ్యి తిరిగి వస్తుండగా ఆదివారం అర్ధరాత్రి ఖనిలో ఘోర రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. మరో 10 నిమిషాల్లో ఇంటికి చేరుకోవాల్సి ఉండగా రోడ్డు ప్రమాదం లో సతీష్ అక్కడికక్కడే మృతి చెందగా అతని 11 నెలల కొడుకు చికిత్స పొందుతూ మృతి చెందారు. సతీష్ భార్య, చెల్లెలు, బావకు తీవ్ర గాయాలు కాగా మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ కార్పొరేట్ ఆసుపత్రికి తరలించారు. సంక్రాంతి వేడుకలు జరుపుకునేందుకు ఇంటికి వస్తుండగా ప్రమాదం జరగడంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. సతీష్ సింగరేణి సంస్థ రామగుండం రీజియన్ 11 ఏ గనిలో జనరల్ మజ్దూర్ గా విధులు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఇంటి పెద్ద దిక్కు ప్రమాదంలో మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.





### కౌశిక్ రెడ్డి దౌర్జన్యంపై

## స్పీకర్‌కు జగిత్యాల ఎమ్మెల్యే ఫిర్యాదు

- రాష్ట్రంలో కలకలం రేపుతున్న కరీంనగర్ సంఘటన
- కౌశిక్ రెడ్డి ఈసారి తప్పించుకోలేరు అంటున్న విశ్లేషకులు
- అతడో రౌడీ ఎమ్మెల్యే...
- జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 13 :** వివాదాలకు దూరంగా ఉండే ఎమ్మెల్యేగా పేరున్న జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చేతిలో చిక్కిపోయారు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి. తోటి ఎమ్మెల్యేపై దుర్భాషలాడడం సరైంది కాదనిరాష్ట్ర వ్యాప్తంగా కౌశిక్ రెడ్డి తీరును ఎండగడుతున్నారు. కరీం నగర్ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేపుతుంది. ఈ దెబ్బతో కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే పదవి ఊడి పోతుందన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గ ప్రజల ప్రతినిధిగా తాను ప్రసంగిస్తుండగా కౌశిక్ రెడ్డి మొదట నీదే పార్టీ చెప్పాలంటూ అడ్డు తగలడం, దాడికి సిద్ధమై పైపైకి దూసుకెళ్లడం.. రాజ్యాంగ విరుద్ధంగా గుర్తించి నిర్ధారించి తన వాక్ స్వతంత్రానికి అడ్డు వచ్చిన కౌశిక్ రెడ్డిని చట్ట సభల నుండి సస్పెండ్ చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ స్పీకర్ గడ్డం ప్రసాద్ కు సోమవారం ఫిర్యాదు చేశారు. సంజయ్ కుమార్ ఫిర్యాదుతో కౌశిక్ రెడ్డిపై చర్యలు తప్పవని వాదనలు వినిపిస్తున్నాయి. హుజు రాబాద్ ఎన్నికల నుండి ఇప్పటివరకు అనేకసార్లు వివాదాల్లో చిక్కుకున్నప్పటికీ రాజకీయ కారణాలను చూపెడుతూ బయటపడుతూ వచ్చారు. ఈసారి కరీంనగర్ ఉమ్మడి జిల్లా అభివృద్ధి సమీక్ష 2లో

## పోలీస్ స్టేషన్‌లో బిఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు



**చురకలు విలేకరి, బీర్పూర్, జనవరి 13 :** హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మ తగలబెట్టడం, చెప్పులతో కొట్టడం సరికాదని బీర్పూర్ మండల బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. సోమవారం ఎమ్మెల్యే కౌశిర్రెడ్డి దిష్టి బొమ్మను తగలబెట్టి, చెప్పుతో కొట్టిన విషయంపై బీర్పూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజాప్రతినిధుల సమావేశంలో హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిర్రెడ్డి జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్కుమార్ను మీరు ఏపార్టీకి చెందిన వారు అని అడగడం తప్పా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోల్మల రమణ, నేరెళ్ల సుమన్ గౌడ్, మెరుగు రాజేశం, రాములు, సతీష్, రాంచంద్రం, అక్కినపెల్లి శ్రీనివాస్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ అభిమానులు విన్నూత నిరసన

**-ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చిత్రపటాన్ని గాడిదకు కట్టి ఊరేగింపు**



**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 13 :** కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజాప్రతినిధుల సమీక్ష సమావేశంలో హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పై చేసిన అనుచిత ప్రవర్తనకు నిరసనగా డా.సంజయ్ కుమార్ అభిమానులు వినూత్నంగా నిరసన తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలో గాడిదకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చిత్రపటాన్ని కట్టి ఊరేగించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే డా.సంజయ్ అభిమానులు, అనుచరులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లన్నపేటలో ముగ్గుల పోటీలు



**చురకలు విలేకరి, గొల్లపల్లి, జనవరి 13 :** గొల్లపల్లి మండలంలోని మల్లన్నపెట గ్రామంలో సంక్రాంతి పండుగా సందర్భంగా యువ నాయకుడు ఆవారి చందు ఆధ్వర్యంలో గ్రామ ఆడపడుచులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్వయం కృషితో ఎదిగి, మహిళా లోకానికి ఆదర్శమైన  రమ్యానాగేంద్ర , జమున రాణిలు హాజరయ్యారు. పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు.అలాగే పోటీ చేసిన ప్రతి ఒక్కరి బహుమతి నీ అందించారు ఈ కార్యక్రమాన్ని విజయంవం తం చేసిన గ్రామ ప్రజలకు, యువకులకు,మహిళలకు ఆవారి చందు కృతజ్ఞతలు తెలిపారు.

## దాడికి యత్నించిన వ్యక్తిపై కేసు నమోదు

**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 13 :** జగిత్యాల పట్టణం ఇస్లాంపురకు చెందిన షేక్ సల్మాన్ అనే యువకుడిపై దాడికి యత్నించిన నడిమింటి విజయ్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు జగిత్యాల పట్టణ ఇన్స్ పెక్టర్ వేణుగోపాల్ తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం షేక్ సల్మాన్ ను ఆదివారం రాత్రి నడిమింటి విజయ్, నాగరాజు అనే ఇద్దరు వ్యక్తులు పాత గొడవలను మనస్సులో పెట్టుకొని ఫోన్ చేసి కృష్ణనగర్ వద్దకు పిలిచి, కళ్లలో కారం పొడి కొట్టి కత్తితో దాడికి యత్నించారన్నారు. బాధితుడు సల్మాన్ తన స్నేహితుడి సహాయం అక్కడి నుండి పారిపోయి పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేశాడని, సల్మాన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, దర్యాప్తు చేసి ఎ1 నడిమింటి విజయ్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

# కౌశిక్ రెడ్డి దౌర్జన్యంపై స్పీకర్‌కు జగిత్యాల ఎమ్మెల్యే ఫిర్యాదు

**మొదటి పేజీ తరువాయి...**
సమావేశంలో సాటి శాసనసభ్యుడిపై దౌర్జన్యానికి దిగిన సంఘటన రాజకీయ వర్గాలను నివ్వెరపరిచింది. కౌశిక్ రెడ్డిని ఈ దెబ్బతో కట్టడి చేస్తారన్న బలమైన వాదనలు వినిపిస్తున్నాయి. శాసనసభ స్పీకర్ కు విచక్షణ అధికారాలు ఉంటాయని ఈసారి సంజయ్ కుమార్ దెబ్బనుండి తప్పించుకునే అవకాశం లేకుండా పోయిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. స్పీకర్ ను కలిసిన అనంతరం సంజయ్ కుమార్ మాట్లాడుతూ రాజకీయ నిర్ణయానికి తీర్పు చెప్పేది సభాపతి స్పీకర్ అని పేర్కొన్నారు. తాను ఎప్పుడు రాజకీయ తీవ్ర విమర్శల జోలికి వెళ్లలేదని పదేళ్ల అనుభవాన్ని గుర్తు చేశారు. బిఆర్ఎస్ లో ఉన్నప్పుడు కూడా కాంగ్రెస్ పై పరుష పదజాలాలు ప్రయోగించలేదని, ఇప్పుడు కూడా ఎవరిని దూషించే అవసరం లేదన్నారు. తన రాజకీయ కుటుంబం నేపథ్యం అంతా విలువలతో కూడుకున్నదని గుర్తు చేశారు. కౌశిక్ రెడ్డి రౌడీయిజం, గుండాయిజం బెదిరింపులకు చిరునామాగా మారారని డా. సంజయ్ కుమార్ అన్నారు. వైఎస్ఆర్సిపి లో పనిచేసిన సమయంలో తెలంగాణ ఉద్యమకారులపై దాడి చేసిన తప్పుడు ధోరణి చరిత్ర కౌశిక్ రెడ్డికి ఉందన్నారు. అలాంటి ఎమ్మెల్యే పవిత్రమైన అసెంబ్లీలో ఉండరాదని, కరీంనగర్ లో జరిగిన దౌర్జన్యాన్ని స్పీకర్ దృష్టికి తీసుకెళ్లానన్నారు. పార్టీ ఫిరాయింపులు రాజకీయ నిర్ణయాలు అన్నింటిని ప్రజలు గమనించి ఎన్నికల్లో తీర్పునిస్తారని అన్నారు. బిఆర్ఎస్ అధిష్టానం అనేక మంది శాసనసభ్యులను లోబరుచుకున్న విషయాన్ని గుర్తు చేశారు. కరీంనగర్ సమావేశంలో తనపై జరిగిన దాడిని అమానుష సంఘటనగా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సహా ఎమ్మెల్యేలంతా ఖండించి తనకు సంఘీభావం ప్రకటించడం పట్ల సంజయ్ కుమార్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

**విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం...**

**స్పీకర్ గడ్డం ప్రసాద్....**

కరీంనగర్ సమావేశంలో తనపై దాడికి దిగిన కౌశిక్ రెడ్డి పై చర్య తీసుకోవాల్సిందిగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదుకు స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పందించారు. కరీంనగర్ ఘటనపై సమగ్ర వివరాలు తెప్పించుకొని హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై చర్యలు తీసుకుంటామని స్పీకర్ హామీ ఇచ్చారు. దీంతో హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి గడ్డు పరిస్థితులు కనిపిస్తున్నాయి. కొందరైతే ఏకంగా హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై వేటు తప్పదని అభిప్రాయపడుతున్నారు.

# సకల సిరులు కురిపించే సంక్రాంతి

- **సాంప్రదాయాలు సంస్కృతి గౌరవించుకోవాలి**
- **సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి శ్రీధర్ బాబు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 13 :** రైతుల జీవితాల్లో సిరులు కురిపించే పండుగ సంక్రాంతి పండుగ అని, సంక్రాంతి పండుగ పర్వదిన సందర్భంగా తెలంగాణ ఐటి పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గం ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలను సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాంస్కృతి సాంప్రదాయాలను గౌరవించుకోవాలని ఆయన వివరించారు. సంక్రాంతి విశిష్టత కలిగిన పండుగ అని, సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించడంతో సంక్రాంతి పండుగను జరుపుకుంటామని ఆయన తెలిపారు. భారతదేశంలోనే అతిపెద్ద పండుగ సంక్రాంతి పండుగ అని, సంక్రాంతి పండుగ ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణలో సంక్రాంతి పండుగ అంటే ప్రత్యేక సాంప్రదాయం సంస్కృతి కలిగిన పండుగ అని ఆయన గుర్తు చేశారు.

## జాతీయ పసుపు బోర్డు చైర్మన్‌గా

# గంగారెడ్డి నియామకం



**చురకలు విలేఖరి, నిజామాబాద్, జనవరి, 13:** నిజామాబాద్ వాసులు ఏళ్ల తరబడి పసుపు బోర్డు కోసం కలలు కంటున్నారు. ఇప్పుడు ఇది సాకారమైంది. నిజామాబాద్‌లో పసుపు బోర్డును ఏర్పాటు చేయాలని మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.జాతీయ పసుపు బోర్డు చైర్మన్‌గా గంగారెడ్డి నియమితులయ్యారు. మంగళవారం నాడు జాతీయ పసుపు బోర్డు ప్రారంభోత్సవం జరగనుంది. నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఏళ్లుగా వినిపిస్తోంది. 2019 లోక్ సభ ఎన్నికలకు ముందు స్థానిక ఎంపీ ధర్మపురి అర్వింద్ పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఎన్నికల్లో గెలిచారు.

# సిరుల పండుగ సంక్రాంతి

**మొదటి పేజీ తరువాయి....** రైతుల్ని ఆనందో త్సాహాలలో ముంచే ఈ పండుగ మూడు రోజులు సాగుతుంద. మొదటి రోజు భోగి. భోగి మంట వేయడం ఈ రోజు ప్రసిద్ధి. కట్టెల్ని, పిడకల్ని కాల్చి భోగి మంట వేస్తారు. ఈ మంటలో మనలోని అసూయ, ద్వేషాల్ని వేసి, వెలుతురు అనే జ్ఞానాన్ని పొందాలనేది ఇందులో తాత్వికాంశం. పాత అలవాట్లు, కామ క్రోధాలను దహనం చేసి కొత్త క్రాంతి పొందాలనే సందేశం ఇందులో కనుపిస్తుంది. గృహిణులు, యువతులు ఇంటిని, ఇంటి ముందు వాకిలిని శుభ్రపరచి కల్లాపి చల్లి, అందమైన రంగు రంగుల ముగ్గులు వేస్తారు. ఆవు పేడను కింద పడ కుండా గ్రహించి, పేడతో గొబ్బెమ్మలు తయారు చేస్తారు. పసుపు, కుంకుమలతో అలంకరించి వాటిపై గరిక, పిండి పూతలతో అలంకరిస్తారు. వాటిని ముగ్గుల మధ్య ఉంచి బంతి, చేమంతి పువ్వులతో, నవ ధాన్యాలతో, రేగు పండ్లతో, చెరకు ముక్కలతో అలంకరిస్తారు. అది అలంకారమో, నైవేద్యమో గుర్తించలేము. యువతులు



ముగ్గులు వేయడం ఈ పండుగకు గల మరో ప్రత్యేకత.కాని సంక్రాంతి పండుగలో మాత్రం దేవతలకు ఆహ్వా నంగా రంగు రంగుల ముగ్గ లు వేస్తారు. రెండవ రోజు సంక్రాంతి పండుగ ఘనంగా జరుపుకుంటారు. మూడవరోజు కనుమ పండుగనాడు పశు పక్ష్యాధులను కొలిచే పండుగగా, పశువులకు అలంకరణ చేసి పాడిపంటల పనులలో తోడు నీడై ఉండాలని పశువులను పూజించే పండుగను కనుమ పండుగ ప్రసిద్ధి చెందింది. సిరుల కురిపించే సంక్రాంతి పండుగ చిన్న నుండి పెద్ద వరకు ఉల్లాసంగా జరుపుకునే పండుగ, దేశం మొత్తం భిన్నత్వంలో ఏకత్వంలో సంక్రాంతి పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది.

# నగరంలో అర్ధరాత్రి కారు బీభత్సం

**ముస్లిం స్మశాన వాటిక గేటు.. ప్రహరీ ధ్వంసం**



**కరీంనగర్, జనవరి 13:** ఆదివారం అర్ధరాత్రి నగరం నడిబొడ్డున సవారన్ ఖబ్రస్థాన్ వద్ద టీఎస్ 02 ఈజెడ్ 0153 నెంబర్ గల ఓన్ ప్లేట్ కారు బీభత్సం సృష్టించింది. అతివేగంగా వచ్చి ముస్లిమ్ స్మశాన వాటిక గేటును గోడను ఢీకొట్టడంతో గేటు కూడా ధ్వంసమయ్యాయి. కారుతో ఢీ కొట్టిన వ్యక్తి మద్యం మత్తులో ఉన్నాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సమాచారం తెలుసుకున్న వెంటనే ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ తో పాటు పలువురు ముస్లింలు పెద్ద ఎత్తున ఖబ్రస్థాన్ వద్దకు చేరుకున్నారు. గులాం అహ్మద్ హుస్సేన్ సంఘటనా స్థలం వద్ద గేటును, ధ్వంసమైన గోడను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం మత్తులో జాగ్రత్తగా కారును నడిపిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని, ధ్వంసమైన గేటును ఖదరస్తాన్ గోడను నిర్మించి ఇచ్చేలా చొరవ తీసుకోవాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. ఇదే సంఘటన పది అడుగులు ముందు జరుగుతే పలువురు వీధి వ్యాపారులు ప్రాణాలు కోల్పోయే వారిని ఆందోళన వ్యక్తం చేశారు. నగరంలో విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్లు చేపడుతున్నప్పటికీ వాహన చోదకులు భయం లేకుండా మద్యం మత్తులో వాహనాలను అజాగ్రత్తగా నడపడం దురదృష్టకరమన్నారు.

# కమనీయం... గోదా రంగనాథుల కళ్యాణం

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

ధర్మపురి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో సోమ వారం గోదాదేవి రంగనాథ స్వాముల కల్యాణ వేడుకలు నిర్వహించారు. శేషప్ప కల్యాణ వేదికపై వేద పండితులు బొజ్జా రమేశ శర్మ వైకుంఠ నాథుని, గోదాదేవిని కొలువు దీర్చి భక్తజన సమక్షంలో కళ్యాణాన్ని సనాతన సాంప్రదాయ పద్ధతిలో జరిపించారు. వేద పండితులు రమేశ్ శర్మ వివిధ అంశాల విశేషాల వ్యాఖ్యానం కార్యక్రమానికి మానంగా నిలిచింది. దేవస్థానం ఎసి,ఇఓ శ్రీనివాస్ మార్గ దర్శకత్వంలో, దేవస్థాన సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ పర్యవేక్షణలో, ఆస్థాన వేద పండితులు బొజ్జా రమేశ



శర్మ ఆధ్వర్యంలో, అర్చకులు, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసచార్య, నెరెళ్ళ శ్రీనివాసా చార్య, వంశీ కృష్ణ, రాజ గోపాల్, నంబి అరుణ్, వివిధ ఆల యాల అర్చకులు కల్యాణ వేడుకలను నయనానంద కరంగా నిర్వహించారు. శేషప్ప కళా వేదిక పై వైకుంఠ నాథుని, గోదాదేవిని కొలువుదీర్చి భక్తజన మార్గ దర్శకత్వంలో, కల్యాణాన్ని సనాతన సాంప్రదాయ పద్ధతిలో, వేద విదులచే జరిపించారు. వేదమంత్రోచ్ఛారణలు, మంగళ వాద్యములతో కల్యాణ కార్యక్రమాన్ని ప్రారంభించి, సంప్రదాయ రీతిలో ముందుగా స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవం,స్వస్థి పుణ్యాహవాచనం శ్రీపురుషసూక్తం , లక్ష్మీ సూక్తం తో అభిషేకం, యజ్ఞోపవీత ధారణ, రక్షాబంధనం, మహా సంకల్పం, భాసిక ధారణం, గోత్రనామ ప్రవరలు, కన్యాదానం, మంగళాష్టకములు, గూడ రధారణ, హారతి, మంత్రపుష్పం, కల్యాణ వేడుకలను నయనానంద కరంగా నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ, ముఖ్య అర్చకులు నంభి శ్రీనివాసాచార్యులు, అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్టీఓ సభ్యుడిగా కమటాల శ్రీనివాస్

**-ఆర్టీఓ ఆఫీసులో బాధ్యతలు స్వీకరించిన "కమటాల"**

**జగిత్యాల ప్రతినిధి జనవరి 13 :** జగిత్యాల జిల్లా రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీఓ )సభ్యులుగా జగిత్యాల పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కమటాల శ్రీనివాస్ నియామకమాయ్యరు.ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజు ఉత్తర్వులు



జరిచేయగా సోమవారం జగిత్యాల ఆర్టీఓ శ్రీనివాస్ సమక్షంలో కమటాల శ్రీనివాస్ బాధ్యతలు తీసుకున్నారు. శ్రీనివాస్ జగిత్యాల వర్తక సంఘం అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. శ్రీనివాస్ నియామకానికి సహకరించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిలకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.ఆర్టీఓ సభ్యులుగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ ను ,జగిత్యాల జిల్లా రవాణా శాఖాధికారి శ్రీనివాస్, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, జగిత్యాల పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉటూరి నవీన్ కుమార్, సీనియర్ పాత్రికేయులు టీవీ సూర్యం,పెద్దిరెడ్డి రవీందర్ రెడ్డి, పల్లెర్ల రాజు, పెద్ది శ్రీనివాస్,బొడ్ల రాజు,తదితరులు అభినందించారు.

# సంక్రాంతి సంబరాల క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతుల ప్రదానం

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (13) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో యామపుర్ సహకారసంఘ చైర్మన్ అంకతి రాజన్న సౌజన్యం తో పెండ్స్ యుత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన క్రికెట్ టోర్నీలో 08 జట్టు లు పాల్గొన్నాయి. విజేత లుగా నిలిచిన వినర్ అరె నరేంధర్ జట్టు , రన్నర్ పట్నం నవిన్ జట్టు లకు సోమవారం గ్రామపంచాయతి కళవేదికలో కప్పులు



బహుమతులతోపాటు, టోర్నీ కప్పులు షిల్డులు అందచేశారు. క్యాష్ రివార్డులు అందచేశారు.నిర్వహకులను యువజన సంఘ సభ్యులు శాలువతో సన్మానించారు.ఈకార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడిపెళ్ళి గంగారెడ్డి, నాయకులు సున్నం సత్యం,దేశెట్టి రాజరెడ్డి, అరె రమేష్, కల్లెడ గణేష్, అడ్వాల రాము,సేవదళ్ మండల అధ్యక్షుడు నాంపల్లి వెంకటాద్రి,ఇబ్రహింపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుమ్మల రమేష్, బుర్రి ముత్యం,తరి రామనుజం,అరె రమేష్ చంద్ర రెడ్డి,పోతరాజు శివరాజం, మాజీ ఉపసర్పంచ్ అసతి పెద్దరాజం, నిర్వహకులు అరె నరేంధర్, కల్లెడ నరేంధర్, అన్నరపు రాకేశ్, బర్మ నాగేశ్, అన్నరపు శ్రీకాంత్ పాల్గొన్నారు.

# సుందరగిరిలో వైభవంగా గోదాదేవి రంగనాయకుల కళ్యాణం

**చురకలు విలేఖరి, చిగురు మామిడి,జనవరి 13 :** మండలంలోని సుందరగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం గోదాదేవి రంగనాయకుల కళ్యాణ మహోత్సవం పెద్ద ఎత్తున హాజరైన భక్తుల మధ్య అర్చకుల వేద మంత్రోత్సవాల మధ్య ఆలయ అధికారులు వైభవంగా నిర్వహించారు. అర్చకులు శేషం నరసింహ చార్యులు, శేషం నవీన చార్యులు ఆలయంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామి వారి ప్రతిమలను అందంగా పూలమాలలతో అలంకరించి కళ్యాణానికి ముస్తాబు చేశారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కళ్యాణాన్ని తిలకరించారు.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఆలయంలో మహా అన్నప్రసాదం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు.అనంతరం కోలాట బృందంతో ఉత్సవమూర్తులను పల్లకిలో ఊరేగించారు.ఆలయ ఈవో కొండపర్తి రాజకుమార్,ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ చోల్లేటి శంకరయ్య, జూనియర్ అసిస్టెంట్ బూట్ల కవిత శ్రీనివాస్, ఆలయ డైరెక్టర్లు గందె రాజయ్య,పూల



లచ్చిరెడ్డి,బంక గట్టు మల్లు యాదవ్, దుబాల శ్రీనివాస్,బూర వీరేశంలు కళ్యాణం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కూతురు విద్వాన్ రెడ్డి, శ్రీరామోజు కృష్ణమాచారి,బొల్లబత్తిని మహేష్, బొల్లబత్తిని రాజు,బొల్లబత్తిని వెంకటేష్, బొల్లబత్తిని సంపత్, బొల్లబత్తిని దేవేందర్ పాల్గొన్నారు.

## నేడు పొలాసలో సుమంగళి నోము

**-శ్రీ లలితామాత ఆలయ ఫౌండర్ చైర్మన్ చెల్లం స్వరూప**



**జగిత్యాల ప్రతినిధి జనవరి 13** : మకర సంక్రాతి పండుగను పురస్కరించుకొని మంగళవారం లక్ష పసుపు కొమ్ముల సుమంగళి నోము కార్యక్రమాన్ని పొలాస ఆలయంలో నిర్వహిస్తున్నామని శ్రీ లలితామత ఆలయ ఫౌండర్ చైర్మన్ చెల్లం స్వరూప తెలిపారు.జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని 108 శ్రీ చక్ర సహిత లలితామాత ఆలయంలో నేడు మధ్యాహ్నం 3.30 గంటలకు108 మంది మాతలచే సామూహికంగా నిర్వహించే కార్యక్రమం ఎంతో పవిత్రమైందని పెద్ద సంఖ్యలో సుహాషిణిలు, భక్తులు హాజరు కావాలని స్వరూప కోరారు.

సోమవారం లలితామాత ఆలయంలో సౌందర్యలహరి తో పాటు శ్రీ లలితామాత సహస్రనామ స్తోత్ర పారాయణం కార్యక్రమంలో భక్తులు, మాతలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ఫౌండర్ చైర్మన్ చెల్లం స్వరూప ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మాతలు, భక్తులు హాజరై విజయవంతం చేశారు.

## అంజన్న ఆలయంలో అన్న ప్రసాద వితరణ



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జనవరి 13 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం శ్రీ భక్తఆంజ నేయ స్వామి దేవాలయం లో సోమవారం పౌర్ణమి పురస్కరిం చుకొని వెల్గటూర్ లక్కీ ఫ్యాషన్, టైలర్స్ కు చెందిన సిరిపురం సుజాతసతీష్ దంపతుల ఆధ్వ ర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు.ఈసంద ర్భంగా అన్న దాతలను ఆలయ కమిటీచైర్మన్ మేరుగునరేష్ గౌడ్ గౌరవ అధ్య క్షులు పెద్దూరిభరత్ కమిటీసభ్యుల ఆధ్వర్యంలోచిరు సన్మానంచేసి స్వామివారి జ్ఞాపికను అందజేశారు.ఈకార్యక్రమం లోమాజీసర్పంచ్ మేరుగు ముర ళిగౌడ్, బందెల ఉదయ్ గౌడ్, గుమ్మల వెంకటేష్,గాడిపెల్లి మహేష్, గుమ్మల అజయ్, సుద్దాల రమణయ్య,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా

## గోదాదేవి రంగ నాయకుల కల్యాణం





**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి(13) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదుర్, వర్షకొండ గ్రామంలలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయలలో గోదాదేవి(అండలమ్మా) రంగ నాయకుల కళ్యాణం మహోత్సవం సోమవారం అర్చకులు అధ్వర్యంలో జరిగింది. గోదాదేవి రంగ నాయకులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దంపతులు దొంతుల శ్యామల తుక్కారం, మాజీ ఎంపీటీసీ ఫోనుకంటి వెంకటి, మాజీ ఉప సర్పంచ్ లక్ష్మణ్, గ్రామభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడిపెళ్ళి వెంకటస్వామి, ఆలయ కమిటీ చైర్మన్ బండి పెద్ద గంగారెడ్డి, అర్చకులు దయాత్రి లక్ష్మి నరసింహ స్వామి చార్యులు, అన్వేష్ చార్యులు, రామ లక్ష్మణ చార్యులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వంత లాభం కోసమే ఎమ్మెల్యే సంజయ్ పార్టీ మారారు

**-మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 13 :** జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ స్వంత లాభం కోసమ్ పార్టీ మారరని, జగిత్యాల అభివృద్ధికి జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కు సంబంధం లేదని మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజాప్రతినిధుల సమీక్ష సమావేశంలో జరిగిన రసాభాసకు ముఖ్య కారణం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అని, మంత్రులను అడిగిన ప్రశ్నకు మంత్రులు సమాధానం ఇవ్వకుండా, జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కు మైక్ ఇవ్వడంతో గందరగోళ పరిస్థితి ఏర్పడిందన్నారు. హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ను మీది ఏ పార్టీ అని అడిగారని, దీంతో తొలుత ఎమ్మెల్యే సంజయ్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై చేయి చేసుకున్నారన్నారు. కేసిఆర్ బొమ్మ మీద గెలిచిన వ్యక్తి ఎమ్మెల్యే సంజయ్ అని. కౌశికెడ్డి ఏ పదవి లేనప్పుడే బిఆర్ఎస్లోకి వచ్చారని, ఎమ్మెల్యే సంజయ్ గెలిచిన అనంతరం పార్టీ మారలేదని విమర్శించారు. జగిత్యాల అభివృద్ధి కోసమే పార్టీ మారవని చెబుతున్నా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కు జగిత్యాల అభివృద్ధితో సంబంధం లేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో మాజీ సీఎం కేసిఆర్, ఎమ్మెల్సీ కవితల సహకారంతో జగిత్యాలను అభివృద్ధి చేశామన్నారు. ఎమ్మెల్యే స్వంత లాభం కోసమే పార్టీ మారారని, ఇటీవల్ ఎమ్మెల్యే డా.సంజయ్ తాను కాంగ్రెస్ సభ్యత్వం తీసుకోలేదని, బిఆర్ఎస్కు రాజీనామా చేయలేదని పేర్కొన్నట్లు గుర్తు చేశారు. ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఎమ్మెల్యేగా రాజీనామా చేసి కాంగ్రెస్ టికెట్పై గెలువాలని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో మాజీ ఏఎంసి చైర్మన్లు శీలం ప్రియాంక ప్రవీణ్, ఉదయశ్రీ, నాయకులు ఆనంద్రారావు, మల్లేశం, రాజు, సత్యంరావు, గంగారెడ్డి, పన్నీర్రావు,వెంకటేశ్వర్ రావు, చింతల గంగాధర్, అనిల్, శ్రీధర్, ఎఎం.గౌడ్, మహేష్, సాగర్, రాజేందర్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, గాజుల శ్రీనివాస్, ప్రణయ్, ప్రతాప్ సాయి, శ్రీనివాస్ గౌడ్, చందు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై అసభ్యకర పోస్టులు పెడుతున్న వ్యక్తి అరెస్టు

**-వివరాలు వెల్లడించిన జగిత్యాల డిఎస్పీ రఘుచందర్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 13 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాల్లో మహిళల ఫోటోలను దొంగచాటుగా చిత్రీకరించి సోషల్మీడియాలో పోస్టు చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జగిత్యాల డిఎస్పీ రఘుచందర్ తెలిపారు. సోమవారం డిఎస్పీ రఘుచందర్ మాట్లాడుతూ పెగడపల్లి మండలం గోపులాపూర్ గ్రామానికి చెందిన బండారి శ్రవణ్ అనే వ్యక్తి జగిత్యాల పట్టణంలోని బస్టాండ్, మార్కెట్లాంటి రద్దీగా ఉండే ప్రాంతాల్లో మహిళల ఫోటోలను దొంగచాటుగా చిత్రీకరించి థైస్ అండ్ లెగ్గిన్స్ అనే ఇన్స్టాగ్రామ్ ఐడీలో అసభ్య పోస్టులు పెడుతూ మహిళలను ఇబ్బందులకు గురి చేస్తుండగా, ఇటీవలే జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్ లో ఓ మహిళ ఫిర్యాదు చేయడంతో నిందితుడిని అదుపులోకి తీసుకున్నామన్నారు. నింది తుడి ఫోన్లో వేల సంఖ్యలో మహిళల ఫోటోలు, విడియోలు లభించాయని, నిందితుడిపై కేసు నమోదు చేసి ఐడీని బ్లాక్ చేయించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

**-టీపీసీసీ నాయకులు జువ్వాడి కృష్ణారావు**




**చురకలు విలేకరి, కోరుట్ల, జనవరి 13 :** జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఇతర అధికారులపై దౌర్జన్యం చేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి శాసనసభ సభ్యత్వాన్ని రద్దుచేసి మరే ఎన్నికల్లో పోటీచేయకుండా అనర్హుడిగా ప్రకటించాలని టీపీసీసీ నాయకులు జువ్వాడి కృష్ణారావు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు. సోమవారం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ఆదివారం కరీంనగర్ ఉమ్మడి జిల్లా అభివృద్ధి సమీక్ష మండలి సమావేశంలో జగిత్యాల శాసనసభ్యుడు సంజయ్ కుమార్ పై దౌర్జన్యం చేసినటువంటి హుజురాబాద్ ఎమ్మెల్యేకు రాజకీయ పరిజ్ఞానం లేదని అతను అభివృద్ధి సమీక్ష మండలి సమావేశంలో శాసన సభ్యులకు మాట్లాడే అవకాశం ఉంటుందని, అభివృద్ధిని సమీక్ష చేసే అవకాశం ఉంటుందని కానీ అతను ఏ పార్టీకి చెందిన వ్యక్తి అతనికి మైకెందుకు ఇచ్చారని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను ఉద్దేశించి కౌశిక్ రెడ్డి అనడం దౌర్జన్యం చేయడం అతనికి మైకెందు ఇచ్చారని అనడం విడ్డూరంగా ఉందని, కనీస పరిజ్ఞానం కూడా లేనటువంటి వ్యక్తి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అన్నారు. డిడిఆర్సి సమావేశంలో అభి వృద్ధి విషయాలపై సమీక్ష చేయాలని, జ్ఞానం లేని వ్యక్తి శాసనసభ్యుడుగా అనర్హుడని, ఇతను శాసనసభ్యుడుగా కాకుండా వీధి రౌడీగా ప్రవర్తిస్తున్నాడని జువ్వాడి కృష్ణారావు అన్నారు. హుజురాబాద్ శాసనసభ ఉప ఎన్నికల్లో అప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉండి కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచి కోవర్ట్ రాజకీయాలు నేర్పి బిఆర్ఎస్ లో ఎమ్మెల్సీ పదవి పొందినటువంటి కౌశిక్ రెడ్డి విషయం ప్రజలందరికీ తెలుసనని, 2023 లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో హుజురాబాద్ లో పోటీ చేస్తూ తనకు ఓటు వేయకపోతే తాను తన కుటుంబ సభ్యుల ఆత్మహత్య చేసుకుంటామని నియోజకవర్గ ప్రజలను బ్లాక్ మెయిల్ చేశాడని, ఈ విషయంలో కేసు నమోదు చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ పన్నాల అంజిరెడ్డి, ఉపాధ్యక్షులు ఎం ఏ నయీమ్, జిల్లా బి సి సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, ఏలేటి మహిపాల్ రెడ్డి, జిల్లా మైనారిటీ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎం ఏ వసి ఉర్ రహమాన్, తెడ్డు విజయ్, షకీల్, మాజీ కౌన్సిలర్ సోగ్రాభి, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుగంటి శంకర్ గౌడ్, పసుల కృష్ణప్రసాద్, చిట్యాల లక్ష్మీనారాయణ, ముక్కెర లింబాద్రి, ఎం డి సోహైల్, ఎం డి రియాజ్, ఎం డి వసీద్, ఎం డి అయ్యుబ్, ఎల్లల వెంకట్ రెడ్డి, బూస రాజేశ్వర్, సురేష్, సుర కంటి సతీష్ రెడ్డి పాల్గొన్నారు.

## టియుడబ్ల్యుజె (ఐజెయు) సభ్యత్వాల నమోదు



**చురకలు విలేకరి బీర్ పూర్ జనవరి 13 :** టియుడబ్ల్యుజె (ఐజేయు ) జర్నలిస్టుల సంఘం జగిత్యాల జిల్లా నూతన మరియు పునరుద్ధరణ సభ్యత్వ కార్యక్రమాన్ని సోమవారం బీర్ పూర్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సుంకరపెల్లి రవీందర్ అధ్యక్షతన నిర్వహించి సభ్యత్వ రసీదును అందించడం జరిగింది.బీర్ పూర్ మండలం వర్కింగ్ జర్నలిస్టులు నూతన సభ్యులు 2 ఇద్దరు మరియు పునరుద్ధరణ సభ్యులు 11 మంది సభ్యత్వాలను తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అక్కినపెల్లి వేణుగోపాల్, ఆడెపు రవి, పోకల్కర్ హుస్సేన్, శనిగారపు రవి, శనిగారపు రాజేష్, శనిగారపు రమేష్, పురం శెట్టి శ్రీనివాస్, గుమ్మడి రమేష్,చిర్నేని శ్రీనివాస్, గంగాధరి పూర్ణచందర్, తోగేటి చంద్రశేఖర్, ఆడెపు వెంకటేష్ లు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల సీట్ల భర్తీకి ఆన్లైన్ దరఖాస్తుల స్వీకారం

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జనవరి 13 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లె ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతిలో 100 సీట్ల భర్తీ కోసం, 7,8,9,10 తరగతిలో ఖాళీగా ఉన్న సీట్ల కోసం ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు ప్రిన్సిపాల్ కృష్ణ ప్రసాద్ ప్రకటించారు.ఆన్లైన్ దరఖాస్తులు జనవరి 6నుండి 28 వరకు స్వీకరించనున్నట్లు అందుకు గాను ఎస్సీ,ఎస్టీ సి,బి సి,పిఎచ్ సి,ఇ డబ్లు ఎస్, లకు 125 రూపాయలు,ఓ సి కి 200, ఆన్లైన్లో ఫీజు చెల్లించాల్సి ఉంటుందని, ఏప్రిల్ 3 నుండి హాల్ టికెట్స్ డౌన్లోడ్ చేసుకోవచ్చని,ఏప్రిల్ 13న ఉదయం 10 నుంచి12 గంటలు వరకు 6వ తరగతి విద్యార్థులకు 7,8,9,10 తరగతికి మధ్యాహ్నం 2 నుంచి 4 గంటలు వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## ఘనంగా గోదాదేవి రంగనాయకుల కళ్యాణం



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జనవరి 13 :** మెట్ పల్లి పట్టణంలోని ఎస్సారెస్పీ కోదండ రామాలయంలో సోమవారం శ్రీ గోదాదేవి రంగనాయకుల కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు దంపతులు కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోరుట్ల ఎమ్మెల్యే డా. సంజయ్ స్వామివారికి తలంబ్రాలను తీసుకోని రాగా, స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు స్వామివారి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా జరిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ రానవేణి సుజాత సత్యానారాయణ, వైస్ చైర్మన్ బోయిని పెల్లి చంద్ర శేఖర్రావు, ఆలయ అర్చకులు, కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ




**చురకలు విలేకరి, మెట్ పల్లి, జనవరి 13 :** మెట్ పల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సర డైరీలను సోమవారం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి ఆవిష్కరించారు.ఈ సందర్భం గా అసోసియేషన్ కార్యాలయంలో పట్టణానికి చెందిన న్యాయవాదులకు 2025 డైరీలను అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రాంబాబు,జనరల్ సెక్రటరీ వేణుగోపాల్, న్యాయవాదులు వెంకటనర్సయ్య,వజ్జల శ్రీనివాస్, సుదర్శన్, దయాకర్ వర్మ, గంగరాజం, ఆనంద్ గౌడ్, వెంకటేశ్వర్లు, నర్సాగౌడ్, రాజేష్ శెట్టి, రాజేశ్వర్ గౌడ్, రఘు, వంశీ, చైతన్య, వేణు పాల్గొన్నారు.

# ఎస్సీ సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**-తెలంగాణ కాంగ్రెస్ కమిటీ సీనియర్ అధికార ప్రతినిధి మాజీ శాసన సభ్యులు కటుకం మృత్యుంజయం చే ఆవిష్కరణ**



**చురకలు విలేకరి,గంభీరావుపేట జనవరి 13 :** తెలంగాణ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం, కాకా అభిమానుల సంఘం 2025 నూతన సంవత్సరాది క్యాలెండర్ను ముఖ్య అతిథులు గా పాల్గొన్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సీనియర్ అధికార ప్రతినిధి మాజీ శాసనసభ్యులు కటకం మృత్యుంజయం పంతులుతో కలిసి తెలంగాణ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం కాకా అబిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకల కమలాకర్, గంభీరావుపేట సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సీనియర్ అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే కటుకం మృత్యుంజయం మాట్లాడుతూ భోగి మకర సంక్రాంతి 2025 నూతన సంవత్సరాది శుభాకాంక్షలు తెలిపారు.షెడ్యూలు తెగల సంక్షేమ సంఘం కాక అభిమానుల సంఘం స్థాపించి దానికి గత తొమ్మిది సంవత్సరాలుగా అధ్యక్షులు గా మేకల కమలాకర్ పనిచేస్తూ ప్రతి సంవత్సరం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కాకా స్ఫూర్తితో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపించిన బాటలో దళితుల సంక్షేమం కోసం శాంతియుత బాటలో అందరిని సమీకరించి పోరాటాలు చేసి దళితుల అభ్యున్నతి కోసం కృషి చేయాలని ఆశిస్తున్నాను అని అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మేకల కమలాకర్ మాట్లాడుతూ ఈ క్యాలెండరు ఆవిష్కరణ కార్యక్రమం లో మాజీ ఎంఎల్యే కటుకం మృత్యుంజయం పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సంక్షేమం కోసం తెలంగాణ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం బడుగు బలహీన వర్గాల నిరుపేదల సంక్షేమ కోసం కాక బాటలో పనిచేస్తుందని ఆయన గుర్తు చేశారు.ప్రభుత్వ పరంగా విద్యా వైద్య ఉద్యోగ రంగాల్లో సంక్షేమ సంఘం పని చేసిపెడుతుందన్నారు.సంక్షేమ సంఘం విద్యార్థులను ప్రోత్సహించి వివిధ ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు.కాక ప్రోత్సాహంతో కాక అభిమాన సంఘాన్ని స్థాపించి పదవ సంవత్సరం లో అడుగుపెట్టడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధికార బండారి బాల్ రెడ్డి, ఎస్సీ విభాగం జిల్లా కన్వీనర్ మంగ కిరణ్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోశల చంద్రం , జిల్లా నాయకులు ఎగదండి స్వామి, నర్మల మాజీ సర్పంచ్ ఎడబోయిన రాజు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలి

**-రామగిరి ఎస్ఐ చంద్రకుమార్**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (రామగిరి) జనవరి 13 :** ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి అని రామగిరి మండల ఎస్సై చంద్ర కుమార్ అన్నారు. సోమవారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటనరీ కాలనీ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు మొలు మూరి శ్రీనివాస్, డైరెక్టర్స్,మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి గారు విన్యూత కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.దీనిలో భాగంగా యమ ధర్మరాజు వేషధారణతో వాహన చోదకులు వాహనంపై వెళ్తున్నప్పుడు హెల్మెట్ ధరించనివారు తమ వెంటనే ప్రమాదం ఉందని తెలుపుతూ, ధరించిన వారికి పూలు ఇచ్చి అభినందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగిరి ఎస్సై చంద్రకుమార్ మాట్లాడుతూ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించినందుకు లయన్స్ క్లబ్ సభ్యులకు అభినందనలు తెలిపారు అలాగే ప్రజలు రోడ్డు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, రోడ్డు భద్రతా చర్యలు పాటించకపోవడమే ఇలాంటి ప్రమాదాలకు ప్రధాన కారణం. రాంగ్ సైడ్ డ్రైవింగ్, రోడ్డు భద్రతా నియమాలు లేకపోవడం, చర్యలు, అతివేగం, మద్యం తాగి వాహనాలు నడపడం మొదలైన వాటి వల్ల రోడ్డు ప్రమాదాల గురించి మనం ఎప్పుడూ వార్తల్లో లేదా మా స్నేహితుల ద్వారా వింటూనే ఉంటాం. చాలావరకు ప్రమాదాలు హెల్మెట్ ధరించకపోవడం వలన జరుగుతున్నాయని కాబట్టి ప్రతి ఒక్కరు తమ కుటుంబం గురించి ఆలోచించి హెల్మెట్ ధరించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ఒకవేళ ఇచ్చినట్లయితే ఏదైనా జరిగితే మైనర్లపై మరియు వాహన యజమానిపై కేసు నమోదు చేయడం జరుగుతుంది. ముఖ్యంగా మద్యం తాగి వాహనం నడపడం చాలా ప్రమాదకరం మీతో పాటు తోటి వారికి కూడా నష్టం చేకూరుస్తుంది. వాహనం నడిపేటప్పుడు అన్ని రకాల పత్రములను వెంట ఉంచుకోవాలని తెలిపారు. అజాగ్రత్త వల్ల జరిగే ప్రమాదంతో కుటుంబం చిన్న భిన్నం అయ్యే అవకాశం ఉందని కావున అందరూ రోడ్డు భద్రత నియమాలను పాటించి సురక్షితంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ డైరెక్టర్ డాక్టర్ శరణ్య మారుతి యాదవ్, కళాదర్ రెడ్డి వీరితో పాటు పోలీసు సిబ్బంది శ్రీనివాస్,చంద్రమౌళి, రాజ్ కుమార్,క్లబ్ సభ్యులు శ్రీనివాస చారి, సురేష్ మరియు సింగరేణి యువ బలగం సభ్యులు క్రాంతి, సంతోష్ ,శ్రీనివాస్ రెడ్డి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముజీబ్ భాయ్‌కి అయ్యప్ప స్వాములు సన్మానం

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 13 :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రత్నాపూర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం కల్వచర్లకు చెందిన బాబా మోటార్స్ యజమాని ఎండి ముజీబ్ భాయిని స్థానిక మాజీ 3ఎంపీటీసీ, అయ్యప్ప భక్తుడు ధర్మల రాజా సంపత్ ఆధ్వర్యం లో భక్తులు ఘనంగా సన్మానించారు. మతసామరస్యానికి ప్రతీకగా ముజీబ్ తనకు తోచిన విధంగా అయ్యప్ప, హనుమాన్, శివ భక్తులుకు, ఇతర భక్తులకు అన్న ప్రసాద వితరణకు నిధులు సహకరిస్తాడు. ఇదే క్రమంలో అయ్యప్ప స్వాములు ఇరుముడికి ఆయన హాజరు కాగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు శంకేషి రవీందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్య నారాయణ గౌడ్, మాజీ రైతు బంధు అధ్యక్షులు మ్యాదరవేన కుమార్, కాపరబోయిన భాస్కర్, మండల బీజేవైఎం అధ్యక్షులు కొండు లక్ష్మణ్, స్థానికులు వేగోలపు మల్లయ్య, సందవేణ కుమార్, దామేర



శ్రీనివాస్, గుమ్మడి ప్రసాద్, కొండువేణు మాధవ్, దర్మల సాయి చరణ్, చిదురాల శివ శంకర వరప్రసాద్, మహేష్, బాద్రపు రంగయ్య, రాజన్న, మనిదీప్ ముక్కెర, మేకల రమేష్, బైన సతీష్, సుంక మధుకర్, సోమేష్, కార్తీక్, గుండయ్య ,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయస్థాయి జూడో పోటీలకు మానేరు విద్యార్థులు




**చురకలు ప్రతినిధి కరీంనగర్,జనవరి 13 :** కరీంనగర్ లోని మానేరు విద్యాసంస్థల కు చెందిన విద్యార్థులు ఈనెల 18 నుండి 21 వరకు మహారాష్ట్రలోని పూణేలో జరిగే జాతీయస్థాయి సబ్ జూనియర్ బాలబాలికల జూడో ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపికైనట్లు విద్యాసంస్థల పీ ఈ టీ సిలివేరి మహేందర్ తెలిపారు. ఇటీవల కరీంనగర్ లో జరిగిన 9వ రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో 57 కేజీల పై విభాగంలో బింగి మన్విత, 60 కేజీల లోపు విభాగంలో నిషిత్ రెడ్డిలు బంగారు పతకాలు సాధించి జాతీయ పోటీలకు ఎంపికైనట్టు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి అభినందించారు. జాతీయ పోటీల్లో అద్వితీయ ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు కైవసం చేసుకుని పాఠశాలకు, జిల్లాకు, తెలంగాణ రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులను విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీత రెడ్డి ప్రిన్సిపల్ సరితా రెడ్డి పి ఈ టి లు సిలివేరి మహేందర్, జహద , శిరీష, తిరుపతి, స్వామి లతోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

## క్రీడలు స్నేహ భావం పెంపొందిస్తాయి



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జనవరి 13 :** తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో పోలీస్ అండ్ ప్రెస్ ఫ్రెండ్లీ మ్యాచ్ లు నిర్వహించారు. శ్రీ చైతన్య కళాశాల డైరెక్టర్ నరేందర్ రెడ్డి ఇరు జట్ల కెప్టెన్లను ప్రెస్ఆ టీం కేప్టన్ బత్తుల రాకేష్, పోలీసు టీం కెప్టెన్ నరేష్ లను ఆహ్వానించి టాస్ వేశారు.రెండు మ్యాచ్ ల్లో మొదటగా ప్రెస్ టీం బ్యాటింగ్ చేసి రెండు మ్యాచ్ ల్లో పోలీసు టీం పైన గెలిచారు.ఈ సందర్భంగా తిమ్మాపూర్ సర్కిల్ ఎస్సైలు వివేక్, నరేష్,రాజేష్లు మాట్లాడుతూ క్రీడాలు మానసిక ఉల్లాసానికి శరీర దృఢత్వానికి దోహదపడతాయని, క్రీడా నైపుణ్యం పట్ల అవగాహన కల్పించడం కోసమే పోలీస్ టీం, ప్రెస్ టీం లు క్రికెట్ మ్యాచ్ లు నిర్వహించామని, ఇరుజట్లు అద్భుత ప్రదర్శన కనబరిచాయని పోలీస్ టీం పైన, ప్రెస్ టీం గెలిచిందని, గెలిచిన ప్రెస్ టీం వారు కృతజ్ఞతలు తెలిపారు.

## సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో బోగి పండుగ



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 13 :** రామగిరి మండలం సెంటినరీ కాలనీలో సింగరేణి యువబలగం ఆధ్వర్యంలో సోమవారం తెల్లవారుజామున భోగి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో టీటూ ఫస్ట్ లైన్ లో కార్మికుల కుటుంబ సభ్యులతో కలిసి భోగి మంటలు ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం యువబలగం టీం సభ్యులు మాట్లాడుతూ మకర సంక్రాంతి పండుగకు ముందు రోజు వచ్చే భోగి పండుగ సందర్భంగా పిడకలను, కట్టెలను పాత వస్తువులను భోగి మంటల్లో వేడుకలను ప్రారంభిస్తారు. ఈ భోగి మంటల్లో మీ యొక్క పీడల్ని బాధల్ని చేసి కొత్త జీవితాన్ని ప్రారంభించాలని కోరుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో బూడిగే క్రాంతి,మేకల మారుతి,సతీష్, గుండం సురేష్, సదానందం, హరిబాబు, అఖిల్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి

**-రూ. 5016/-లు అందజేసిన మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపీవీరావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 13 :** అన్న ప్రసాద వితరణ అందజేసిన అధ్యక్షుడు బాద్రపు ప్రశాంత్ రామగిరి మండలం రత్నాపూర్ గ్రామం పంచాయతీ పరిధిలో సోమ వారం శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం లో అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. గురుస్వాములు ప్రకాశం, ఓసీపీ-2 విశ్రాంత ఉద్యోగి రమణారెడ్డి, 13 మంది అయ్యప్ప స్వాములు కొండు వేణుగోపాల్, కెక్కర్ల మోహన్, ఏకుల సతీష్,వేగోలపు కుమార్,అబ్బ తిరుపతి, సల్పాల సురేష్, రంజిత్, కేక్కర్ల వెంకటేష్, బబ్లు, గణేష్, రాజేష్,మణికంఠ తదితరులకు ఇరు ముడి కట్టారు.గ్రామ బి.ఆర్.ఎస్ అధ్యక్షులు బాద్రాపు ప్రశాంత రావు అన్న ప్రసాద వితరణ చేయగా, మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు రూ.5 వేల నగదును అయ్యప్ప లకు అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు శంకేషి రవీందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్,మాజీ ఎంపీటీసీ దర్ముల సంపత్, మాజీ రైతు బంధు అధ్యక్షులు మ్యాదరవేన కుమార్, కాపరబోయిన భాస్కర్, మండల బీజేవైఎం అధ్యక్షులు కొండు లక్ష్మణ్, స్థానికు నాయకులు వేగోలపు మల్లయ్య, సందవేణ కుమార్, దామేర శ్రీనివాస్, గుమ్మడి ప్రసాద్, కొండువేణు మాధవ్,దర్ములసాయి చరణ్,చిదురల శివశంకర, వరప్రసాద్, మహేష్, బాద్రపు రంగయ్య,గుండయ్య, ముజీబ్ భాయ్, మెడగొండ.రాజన్న, ముక్కెర. మనిదీప్ ముక్కెర, మేకల రమేష్, బైన సతీష్, సుంక మధుకర్, సోమేష్, కార్తీక్, మహిళలు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

**-విజేతలకు బహుమతులు అందజేత**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 13 :** పాలకుర్తి మండలం జీడి నగర్ లో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు జీడీ నగర్ తాజా మాజీ సర్పంచ్ పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సూర్య సమ్మయ్య ఉమ్మడి కమాన్ పూర్ మండలం కన్నాల సర్పంచ్ సూర సునీత విజేతలకు బహుమతులను సోమవారం అందజేశారు. పాలకుర్తి మండలం గన్ శ్యామ్ దాస్ నగర్ గ్రామంలో సంక్రాంతి సందర్భంగా ఉమ్మడి కన్నాల మాజీ సర్పంచ్ సునీత ఆధ్వర్యంలో కొత్త గ్రామపంచాయతీ ఆవరణలో గన్ శ్యామ్ దాస్ నగర్ గ్రామంలోని బీ సి కాలనీ, వడ్డెర కాలనీ, ధర్మారం ఎక్స్ రోడ్డు, జీ డి నగర్ మరియు శ్రీ పాద రావు కాలనీ మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించగా మహిళాలు ముగ్గుల పోటిల్లో ఉత్సవంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డిసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య పాల్గొని గెలిచిన వారికి మొదటి బహుమతి డి. మమత3000/- రూపాయలు రెండవ బహుమతి డి వర్షిణి 2000/- రూపాయలు మరియు మూడవ బహుమతి ఓల్లెపు మౌనిక 1000/- రూపాయలు ఇచ్చి అభినందిచి గ్రామ ప్రజలకు భోగి మరియు మకర సంక్రాతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉపసర్పంచ్ రెడ్డపక వసంత, మాజీ వార్డ్ సభ్యులు ఓర్సు కొమురమ్మ, కోమిరే సురేష్,బధవత్ శంకర్ నాయక్, టి యు డబ్ల్యూ జే( ఐ జేయు) పెద్దపల్లి జిల్లా దాదుల కమిటీ అధ్యక్షుడు సిపల్లి రాజేశం,ఓర్సు ఎల్లస్వామి, కండె లక్ష్మి, మామిడి చంద్రకళ, మడిపెల్లి సుమలత, జెల్లీ మల్లేష్, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తోటి మిత్రునికి ఆర్థిక సాయం



**చురకలు విలేఖరి వీణవంక జనవరి 13 :** 1989 సంవత్సరంలో 10 తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు వారి తోటి మిత్రుడు రామస్వామి కుమారుడు సాద్విక్ రోడ్డు ప్రమాదంలో ఇటీవల గాయపడి హైదరాబాద్లోని ఓ అస్పత్రిలో చికిత్స పొందుతున్న అతనికి తోటి మిత్రులందరు కలిసి 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.సాద్విక్ తొందరగా కోలుకోవాలని భగవంతుడిని కోరున్నారు.

## జనం సాక్షి క్యాలెండరు ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 13 :** జనం సాక్షి తెలుగు దినపత్రిక కేలండర్ ను రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోమవారం ఆవిష్కరించారు. 2025 సంవత్సరపు జనం సాక్షి నూతన క్యాలెండర్ను హైదరాబాద్ లోని క్యాంపు కార్యాలయంలో ఆయన ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఎన్ టి పి సి మున్సిపల్ కార్పొరేటర్ కొలిపాక సుజాత, ఐ ఎన్ టి యు సి నాయకులు కొలిపాక మల్లయ్య మరియు మంథని జనం సాక్షి ఆర్సీ ఇన్చార్జి మాటేటి కుమార్ లు ఉన్నారు.

## స్థానిక ఎన్నికలను దృష్ట్యా కాంగ్రెస్ డ్రామాలు మొదలుపెట్టింది

**-బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జనవరి 13 :** స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ డ్రామాలు మొదలు పెట్టిందని, స్కీంలను అమలు చేస్తామని ప్రజలను మళ్లీ మోసం చేసే ప్రయత్నం చేస్తుందని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ధూబాల శ్రీనివాస్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి నాడు అడ్డగోలు హామీలు ఇచ్చిందని, 100 రోజుల్లో ఆరూ గ్యారంటీలను అమలు చేస్తామని నమ్మించి గద్దనెక్కిందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారంటీలల్లో ఏ ఒక్కటి కూడా సక్రమంగా అమలు చేయలేకపోయిం దన్నారు. యాడాదికాలంగా స్కీం లను , ఆరు గ్యారంటీలను అమలు చేయ కుండా దాటవేత ధోరణి అవలంబి స్తుందన్నారు. ఆశతో ఎదురుచూసిన ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో తీవ్ర నిరాశకు గురయ్యారని, ప్రస్తుతం ప్రజలంతా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ కొత్త నాటకం మొదలుపెట్టిందని, త్వరలో జరగబోయే స్థానిక సంస్థలను దృష్టిలో ఉంచుకొని కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా ,ఇతర హామీలపై ప్రకటనలు చేస్తుందన్నారు. ఏడాది కాలంగా ప్రజలతో ఆటలాడుకుంటూ హామీలపై కాలయా పనిచేసిన ప్రభుత్వం నేడు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని స్కీంల ను అమలు చేయడానికి డ్రామాలు మొదలుపెట్టిందని, ప్రజలంతా దీన్ని గమనించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ దగుల్బాజీ రాజకీయాలను ప్రజలు నమ్మి పరిస్థిలో లేరని, జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలంతా తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

## ఘనంగా గోదా రంగనాయక కళ్యాణం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 13 :** గోదావరిఖని పట్టణంలో గోదా రంగనాయక ల కళ్యాణం అంగరంగ వైభవంగా సోమవారం నిర్వహించారు.కాకతీయ నగర్ భక్తాంజనేయ స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా గోదా దేవి రంగనాయక స్వామి కళ్యాణం కన్నుల పండుగ వేదమంత్రాలు మధ్యన జరిగింది భోగి పండుగను పురస్కరించుకొని సోమవారం భక్తాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో భక్తాంజనేయ స్వామి ఆలయ ప్రధాన పూజారి బూర్ల గణేష్ అయ్యవారి ఆధ్వర్యంలో వేద పండితులు నూతి అంబాదాసు అయ్యగారు కొక్కుల మల్లేష్ ఆడెపు సాయి వకుళాభరణం శ్రీనివాస్ బండారి రాయమల్లు తదితర అయ్యగార్లు వేద పండితుల మధ్య గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణం కమనీయం అనే రీతిలో అంగరంగ వైభవంగా కొనసాగింది ఈ కళ్యాణంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గోదా రంగనాథ స్వామి దీవెనలు అందుకొని వారి పిల్లలు కుటుంబాలు వారు నివసిస్తున్న ప్రాంతాలు అందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండేవిధంగా గోదా రంగనాథ స్వామి దీవించాలని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు దాట్ల జేమ్స్ రెడ్డి ఎన్సీపీ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీధర్ కార్పొరేషన్ నాయకులు మొలుగూరి మహేష్ గొర్రె నర్సింగరావు భక్తివాసులు ఉప్పరి మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కమాన్‌పూర్ మండలంలో ఘనంగా భోగి వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 13 :** కమాన్ పూర్ మండలంలో భోగి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. సంక్రాంతికి ఒకరోజు ముందు ఈ భోగి వేడుకలను నిర్వహించడం ఆనవాయితీ. కమాన్ పూర్ మండలంలోని గుండారం రాజాపూర్ జూలపల్లి పీరాపల్లి రొంపి కుంట పెంచికలపేట్ నాగారం సిద్ది పల్లె గొల్లపల్లి గ్రామాల్లో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. తమ తమ ఇండ్ల ముందు ఆవు పేడతో కలాపి చల్లి దానిపై యువతులు రంగురంగుల హరివిల్లు ముగ్గులను వేశారు. ముగ్గుల మధ్యలో ఆవు పేడతో గొబ్బెమ్మను చేసి అందులో నవధాన్యాలతో పాటు గడ్డి తో పాటు పలు వాటిని వేయడం జరిగింది. కొన్నిచోట్ల తెల్లవారుజామునే లేచి భోగి మంటలు వెలిగించారు. ఈ ధనుర్మాసంలో 30 రోజులపాటు ఇంటిముందు గొబ్బెమాలు పెడతారు. ఈ వేడుకల్లో చిన్న పెద్ద పార్లమెం లేకుండా వేడుకలను నిర్వహించుకున్నారు అలాగే తమత మహిళలు చకినాలు గారెలు తోపాటు తీపి వంటకాలను చేసుకున్నారు.

## ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు ప్రధానం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 13 :** పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేటలో కొమ్ము అభిలాష్ ఆద్వర్యంలో సోమవారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని వివిధ రకాల రంగవల్లులు వేశారు. న్యాయనిర్ణేతలు ముగ్గులను పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ముఖ్య అతిథులుగా హాజరైన జైపాల్ రెడ్డి, సాదుల వెంకటేశ్వర్లు, అనిల్ చారి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో సొన్నాయిటకం రమ్య, కవిత, వాణి, తిరుమల, స్వర్ణలత, పద్మ, శ్రీలత, శ్వేత, పావని, తదితరులు పాల్గొన్నారు.

# కెటిఆర్... ఎసిబి అధికారులకు విచారణలో సహకరించాలి

**-తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో ఏ ఒక్కరికి ఉద్యోగం ఇవ్వలేకపోయినా కెసిఆర్ కుటుంబంలో నలుగురికి మాత్రం పదవులోచ్చాయి**

**-సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 13 :** భారతరాజ్యాంగం పట్ట ఏమాత్రం నమ్మకం ఉన్న చదువుకు న్నోడివి ఎసిబి అదికారులకు విచారణ లో సహకరించాలని సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి సలహా ఇచ్చారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామానికి ముంజూరైన 50 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లకు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డి ఏఎంసీ చైర్మన్ షెక్ సాభేరా బేగం,తాజా మాజీ సర్పంచ్ కొండా పురం బాల్రెడ్డి లు కలిసి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మా టి నరసయ్య మాట్లాడుతూ ఇప్పటివరకు బొప్పాపూర్ గ్రామానికి ఒక కోటి 45 లక్షల వరకు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఫిబ్రవరి లోగా పూర్తి చేసుకుని మార్చి వరకు బిల్లులు తీసుకోవాలని అయన కోరారు. సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం వచ్చిన తర్వాత గత బిఆర్ఎస్ కేసీఆర్ ప్రభుత్వం ఏడున్నర కోట్ల లక్షలకోట్ల అప్పులు చేసినప్పటికీ ఆర్థిక ఇబ్బందులు ఉన్న రాష్ట్రంలో ఒకవైపు అభివృద్ధిని మరోవైపు సంక్షేమం కోసం రెండు కళ్ళులా పెద్దపీట వేస్తూన్నామన్నారు, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర అభివృద్ధి చెందాలనే ఆలోచనతో అహర్నిశలు రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారు అన్నారు. గత ప్రభుత్వం తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంగా దొంగలు దొంగలు కలిసి ఊర్లు పంచుకున్నట్టు చేశారని ఆయన విమర్శించారు, సంవత్సర కాలంలో ప్రజలకు ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి కేసిఆర్ కేటీఆర్లు ఓర్వలేక అనేకమైన అవాకులు చెవాకులు పేలుతున్నారన్నారు, కేటీఆర్ ఏమో రాష్ట్రాన్ని దోసుకుంటే కాళేశ్వరం ప్రాజెక్టు నుండి జన్వాడా ఫామ్ హౌస్ నుండి కరెంట్ కొనుగోల్ల వరకు కెసిఆర్ దోసుకున్నారన్నారని రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారని ఆయన మండి పడ్డారు. సెలబ్రేటీలను ప్రతి ఒక్కరిని ఫోన్ టాపింగ్లో యువరాజు లోబరసుకున్నారని గొర్రెపిల్లల్లో మేక పిల్లల్లో చేప పిల్లల్లో అవినీతి ఆక్రమాలకు పాల్పడి దోపిడీ చేసిన వైన్యాన్ని మీరందరూ చూశారన్నారు, ఆయన అక్కడ దోసుకుంటే స్థానిక నాయకులు ఇబ్బడి ముబ్బడిగా ఎక్కడ దొరుకుతే అక్కడ ప్రభుత్వ భూములను కబ్జాలు చేసి దర్జాగా పట్టాలు చేసుకున్నారని సిరిసిల్ల ప్రాంతంలో వివిధ దినపత్రికల్లో ప్రతిరోజు బిఆర్ఎస్ పార్టీ నాయకుల వార్తలు పుంకాలు పూంకాలుగా ప్రతిరోజు వార్తలు వస్తున్నాయన్నాయని భూమిలేని నిరుపేదలకు చెందవలసిన ప్రభుత్వ భూములను కబ్జా బెట్టి ఏ విధంగా దోసుకున్నారో మీరంతా గమనించాలన్నారు, చీకటి దొంగలు కదా చీకట్లో వచ్చి దొంగతనాలు చేసినట్టు చేశారని ఈ దొంగలకు అభివృద్ధిపై మాట్లాడే దమ్ము ధైర్యం లేదన్నారు, వీరిని ఉరి తీసిన పాపం లేదన్నారు, రాజకీయ కక్షతోనే తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చిన్న చూపుగా మాట్లాడుతున్నారని ముఖ్యమంత్రి అని మర్చిపోయి ఒరేయ్ తోరోయ్ అని విచ్చల విడిగా అడ్డగోలుగా మాట్లాడుతున్నారన్నారు.ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కేటీఆర్ ఏసీబీ అధికారులతో అవినీతికి పాల్పడిన మాట వస్తవమో అనిచెప్పి ఇప్పుడు ఏసీబీ విచారణలో మాత్రం నేను అవినీతి చేయలేదని అంటున్నాడని విచారణలో జంకుతున్నాడని కెటిఆర్ కడిగిన ముత్యంవో స్వాతిముత్యంవో ఆణి ముత్యంవో అయితే చదువుకున్నోడివి ఎసిబి అదికారులకు ఇబ్బందులు కలిగించకుండా విచారణకు సహకరించాలన్నారు.కాంగ్రెస్శ్రేణులుగా ఒక బాధ్యత గా మన ప్రభుత్వం ఏ విధంగా అధికారంలో కీ వచ్చిందో ఎన్ని అభివృద్ధి పనులు చేసిందో ఇంటింటికి గూడె గూడెంకు వెళ్ళి చెప్పాల్సిన బాధ్యత మన అందరిదీ పై ఉంది అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, 26 తారీకు నుండి రైతు భరోసా ఇవ్వబోతున్నట్లు ఆయన ప్రకటించారు.ఇవ్వన్నీ కూడా ప్రజల సంక్షేమాన్ని ధృష్టిలో పెట్టుకొని రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తరువాత 56 వేల ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు తొమ్మిదిన్నర సంవత్సర కాలంలో ఏ కుటుంబంలో ఏ ఒక్కరికి ఒక్క ఉద్యోగం ఇవ్వలేక పోయిన కెసిఆర్ కుటుంబంలో నలుగురికి తప్ప ఏ ఒక్కరికి ఓక ఉద్యోగం ఇవ్వలేదన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి , మాజీ జెడ్పిటిసి సభ్యులు ఏలూరి రాజయ్య , మండల్ ఎంపీపీ వైస్ మాజీ ప్రెసిడెంట్ సింగిరెడ్డి బాల్రెడ్డి, చేపూరి రాజేశం గుప్తా, ముదుసు నారాయణరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయ్ ముస్లిం దత్తాత్రేయ గౌడు, జిల్లా మైనార్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాహెబ్, కొండాపురం శ్రీనివాస్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు పద్మా రెడ్డి , ఏం సి డైరెక్టర్ కృష్ణారెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు,

# కౌశిక్ రెడ్డి చేస్తున్న అరాచకాలకు కారకుడు కేసీఆర్ పై కేసు పెట్టాలి

**-సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హెచ్చరిక**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జనవరి 13 :** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దాదాగిరీని ఇంట్లో చూపెట్టుకోవాలని లేదా దాచుకోవాలని, ఎమ్మెల్యే అయి ఉండి వీధి రౌడీలా, గుండాలా ప్రవర్తించడం ఎమ్మెల్యే పదవికి కళంకం తెచ్చే విధంగా ఉందని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్ అయ్యారు. సోమవారం నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పై పాడి కౌశిక్ రెడ్డి చేసిన దాడిని అనుచిత వ్యాఖ్యలను ఖండించారు. ప్రతిపక్ష పార్టీ నేత కనుసన్నల్లో పని చేయాల్సిన ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఈ విధంగా తోటి ఎమ్మెల్యేలపై దాడులు చేస్తున్నారంటే, అనుచితంగా ప్రవర్తిస్తున్నారంటే ఖచ్చితంగా వీటన్నింటి వెనుక కేసీఆర్ హస్తముందని, ఈ అరాచకాలకు కారకుడైన కేసీఆర్ పై సైతం కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏవిధంగా బదనాం చేయాలనే వ్యూహాలు రచిస్తూ, కేసీఆర్ ఫామ్ హౌస్ వేదికగా, తెలంగాణ భవన్ వేదికగా నిరంతరం సమీక్షలు నిర్వహించుకుంటూ కౌశిక్ రెడ్డి లాంటి మరికొంతమందిని ఉసిగొలుపుతూ, కెసిఆర్ ప్రజలకు కనిపించకుండా బిజీగా ఉన్నారని విమర్శించారు. ప్రజలు ఓడించారని కక్షగట్టి ప్రజా పాలలో ప్రజలకు అందుతున్న అభివృద్ధి సంక్షేమాన్ని అడ్డుకోవడమే లక్ష్యంగా కేసీఆర్ కుట్రలు పన్నుతున్నాడని దుయ్యబట్టారు. గడచిన పది ఏండ్లలో బీఆర్ఎస్ ఏఒక్కరికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని, పెన్షన్లు మంజూరు చేయలేదని, ఇండ్లు ఇవ్వలేదని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వం ఇస్తామంటే, చూసి ఓర్వలేక పేద ప్రజలకు అన్యాయం చేయడానికి, కేసీఆర్ కంకణం కట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు తలుచుకుంటే కౌశిక్ రెడ్డి ఏమవుతాడో అర్థం చేసుకోవాలని సూచించారు. పూర్తిస్థాయి మెజారిటీ ఉన్న బీఆర్ఎస్ పార్టీకి 15మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కొనాల్సిన అవసరం ఏమొచ్చిందని కౌశిక్ రెడ్డికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే మానవత్వం ఉన్న మనిషి అయితే ఆనాడు కేసీఆర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకున్నప్పుడు నాడు, కేసీఆర్ పై దాడులు ఎందుకు చేయలేదని, అప్పుడు కౌశిక్ రెడ్డి తెలివి తెల్లారిపోయిందా లేదా కళ్ళు నాకబోదిలా మారిపోయావా అని ఎద్దేవా చేశారు. ఇయాల కౌశిక్ రెడ్డికి పోయేకాలం దగ్గర పడ్డట్లు జంతువు మాదిరిగా ప్రవర్తిస్తే కాంగ్రెస్ కార్యకర్తలు ఊరుకోనని గోరి కడతారని హెచ్చరించారు. కౌశిక్ రెడ్డి ప్రవర్తన మార్చుకోవాలని, లేనిపక్షంలో ఊరుకునేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ కార్యకర్తలు తలుచుకుంటే భవిష్యత్ రెడ్డి అడ్రస్ లేకుండా పోతాడని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్న కౌశిక్ రెడ్డి లాంటి వ్యక్తి ఎమ్మెల్యేగా ఉండేందుకు అనర్హుడని తక్షణమే శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్ను కోరారు. కౌశిక్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని నగర ఏసీపి వెంకటస్వామికి, నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నగర కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు.

# అంగరంగ వైభవంగా శ్రీ గోదాదేవి కళ్యాణం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 13 :** ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపురం గ్రామంలోని శ్రీ రామాలయంలో సోమవారం శ్రీ గోదాదేవి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.శ్రీ గోదాదేవి రంగనాయకుల స్వామి విగ్రహాలను గోదా గోష్టి మహిళా కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ వారు గ్రామ భక్తులు ఆలయం నుండి భజన చేస్తూ భక్తి పాటలతో ఊరేగింపుగా కళ్యాణ మండపానికి తీసుకువెళ్లి ఆలయ ప్రధాన అర్చకులు బిట్కూరి వేణుగోపాల చార్య,, బిట్కూరి నవీన్ ఆచార్య తో పాటు రంజిత్ ఆచార్యులు గోదా దేవి కళ్యాణి కన్నుల పండుగగా నిర్వహించారు.కళ్యాణ మహోత్సవంలో కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి పార్టీలకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొని దేవుని కళ్యాణాన్ని తిలకించారు. భక్తుల కోసం ఆలయ కమిటీ వారు అన్న ప్రసాదం వితరణ చేశారు.

# కల్వచర్లలో గోదాదేవి కల్యాణం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 13 :** రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి గోదాదేవి కళ్యాణం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయంలో కల్వచర్ల లోని ప్రాచీన ఆలయం శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు సాగరాచార్యులు ఆధ్వర్యంలో వేణు ఆచార్యులు,రాజారాం అయ్యగార్ల సహకారంతో అంగరంగ వైభవంగా గోదాదేవి కల్యాణం కనుల విందుగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గంట వెంకట రమణ రెడ్డి,మాజీ ఎంపీటీసీ కొలిపాక లక్ష్మి సత్తయ్య మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా అవోపా నూతన పాలక వర్గం



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జనవరి 13 :** కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ 2024-2026 గాను సోమవారము స్థానిక కృష్ణ నగర్ లోని అవోపా భవన్ లో రాష్ట్ర అవోపా అడ్వైజర్ గంజి స్వరాజ్ బాబు, జిల్లా అధ్యక్షులు కొమురవెల్లి వెంకటేశం లు నూతన కార్యవర్గ సభ్యులను నియామక పత్రాలు అందజేశారు. ప్రధాన కార్యదర్శి గా ఈశ్వర ప్రసాద్, కోశాధికారి గా కట్కూరి సుధాకర్, ఉపాధ్యక్షులు గా ఆరుగురు నియమిస్తూ వీరితో పాటు వివిధ కార్యవర్గ సభ్యులను నియమాక పత్రాలు అందజేశారు. ఈనెల 26 న నూతన కార్యవర్గం సభ్యులచే ప్రమాణ స్వీకారం మహోత్సవం ఏర్పాటు చేస్తున్నట్లు, జిల్లా అధ్యక్షులు కొమురవెల్లి వెంకటేశం తెలిపారు.

# బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

**-మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించిన చాడ వెంకట్ రెడ్డి**



**చురకలు విలేకరి, కోరుట్ల, జనవరి 13 :** తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలన మాజీ ఎమ్మెల్యే, సిపిఐ జాతీయ నేత చాడ వెంకటరెడ్డి, ఏఐటీయూసీ బీడీ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు బీడీ కార్మికులకు పిలుపునిచ్చారు. సోమవారం బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం సమావేశం కోరుట్లలోని సి.ప్రభాకర్ భవన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా బీడీ వర్కర్స్ ఫెడరేషన్ మహాసభల కరపత్రాలను సిపిఐ జాతీయ నేత చాడ వెంకటరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం నేతలు మాట్లాడుతూ దివంగత కార్మిక సంఘ జాతీయ నేత శ్రీ ప్రభాకర్ స్థాపించిన బీడీ కార్మిక సంఘం పుట్టిన కోరుట్లలోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మహాసభలు జరగటం కార్మిక వర్గ చైతన్యానికి ప్రతిరూపమన్నారు. 100 ఏళ్ల చరిత్ర కలిగిన బీడీ పరిశ్రమలో ఆరు లక్షల మంది బీడీ కార్మికులు తెలంగాణ ఉమ్మడి జిల్లాలలో తన యొక్క సమస్యలు ఎదుర్కొంటున్న సందర్భం లో ఈ మహాసభలు జరగటం అనేక చర్చలు జరుపుటకు నిలయముగా పేర్కొన్నారు. ప్రధానంగా బీడీ పరిశ్రమపై ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం ఒక్క పైసా కూడా బడ్జెట్ కేటాయించ లేదని, ఎందుకు జీఎస్టీ పనులు విధిస్తున్నారని పేర్కొన్నారు. ఈ జీఎస్టీని బీడీ పరిశ్రమపై రద్దు చేయాలని, బీడీ కార్మికుల కనీస వేతన చట్టం అమలు చేసి దేశవ్యాప్తంగా ఒకే విధంగా కూలి చెల్లించాలని, నెలలో 26 రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా అర్హులైన పేద బీడీ కార్మికులకు ఇల్లు కట్టించి ఇవ్వాలని, ఈపీఎఫ్ సంస్థలో బీడీ కార్మికులు రాజీనామా రిటైర్మెంట్ అనంతరం కనీస పెన్షన్ వెయ్యి రూపాయలు నుండి 6000 రూపాయలకు పెంచాలని, బీడీ కార్మిక సంక్షేమ పథకాలు గతంలో మాదిరిగా కొనసాగించాలని, బీడీ కార్మికుల కూలీ డబ్బు బ్యాంకు ఖాతాలో కాకుండా కార్మికుల చేతికి ఏజెంట్ల ద్వారా ఇవ్వాలని, బీడీ కార్మికులకు ఇచ్చే జీవన భృతిని 2016 నుండి 4000 రూపాయలకు పెంచుతామన్న రాష్ట్ర ప్రభుత్వ హామీని అమలు చేయాలని, కార్మికులకు అలాగే సొంత స్థలం ఉన్న పేద వారికి ఐదు లక్షల ఆర్థిక సహాయం అందించాలని, ప్రతి జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ ఆసుపత్రిని నిర్మించాలన్నారు. తదితర డిమాండ్ల సాధన కొరకు ఈ మహాసభలలో చర్చించి అమలు చేయు విధంగా తీర్మానాలు చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకు వెళ్తామని, భవిష్యత్తు పోరాటాల కార్యక్రమాలను రూపొందిస్తామని, ఈనెల 30న కోరుట్లలో భారీ ప్రదర్శన బహిరంగ సభ 31న ప్రతినిధుల మహాసభలు జయప్రదం చేయడానికి కార్మికులు, బీడీ పరిశ్రమ ఆధిపతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాసభలలో ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.గోవర్ధన్, ఎండి మౌలానా, ముక్రం, ఖాసీం, కె.వి.అనసూయ, కొక్కుల శాంత, కే గోదావరి, అజ్జ వేణు, అయ్యావార్ల లక్ష్మణ్, తోట బిక్షపతి, బత్తిని సదానంద గౌడ్, భానుచందర్, రాష్ట్ర ఇన్చార్జి ఎస్ విలాస్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి మేళవించే పండుగ సంక్రాంతి

**-జగిత్యాల ఆర్డీవో మధుసూదన్**
**-సీనియర్ సిటీజేన్ల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు**



**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 13 :** మన సంస్కృతి,సంప్రదాయాల మేళవించే పండుగ సంక్రాంతి అని జగిత్యాల డివిజన్ ఆర్డీవో పి.మధుసూదన్ అన్నారు.తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో అసోసియేషన్ ఆధ్వర్యంలో భోగి, సంక్రాంతి పండుగల సందర్భంగా గత వారం రోజులుగా ముగ్గుల పోటీలు, వేగపు నడక,చదరంగం,క్యారం పోటీలు ,వయోవృద్ధుల సంరక్షణ చట్టం పై అవగాహన సదస్సు నిర్వహించారు. కౌన్సెలింగ్ కేంద్రం ఆవరణలో పోటీ ల్లో గెలిచిన విజేతలకు ,విశిష్ట సీనియర్ సిటీజెన్లకు,మహిళలకు జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఆర్డీవో చేతుల మీదుగా బహుమతులు అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ నాటి కాలపు ఆత్మీయతలను,అనుబంధాలను పెంచడానికి సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా సంక్రాంతి పండుగ సంబరాలను నిర్వహించడం ఆదర్శనీయమన్నారు. సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జగిత్యాల ఆర్డీవోపి.మధుసూదన్,కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి,మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్ లు వయోవృద్ధుల కేసులను సత్వరం పరిష్కరిస్తుండడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, ఐ.సి.ఐ.సి.ఐ.బ్యాంక్ డిప్యూటీ మేనేజర్ శ్రావణి,పబ్లిక్ రిలేషన్స్ మేనేజర్ ఆలేఖ్య,సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత రెడ్డి,ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి.ఆశోక్ రావు,కే.సత్యనారాయణ,సంయుక్త కార్యదర్శులు దిండిగాల విఠల్,రాజ్ గోపాల చారి,బి.కరుణ,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి జి.రాజ్ మోహన్,మెట్ పల్లి అధ్యక్షుడు వొజ్జల బుచ్చిరెడ్డి,కార్యదర్శి సౌడాల కమలాకర్,కోశాధికారి వి.ప్రభాకర్ రావు,ఉపాధ్యక్షుడు ఎం.స్వామి,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్,మల్యాల అధ్యక్షుడు దేవా రెడ్డి,మేడిపల్లి అధ్యక్షుడు గోవర్ధన్ రావు,కథలపూర్ అధ్యక్షుడు విద్యాసాగర్ రావు,కార్యదర్శి అల్లూరి బాపు రెడ్డి, మహిళా జేఏసి నాయకురాళ్లు గంగం జలజ,సింగం పద్మ, బక్కశెట్టి లక్ష్మి , సీనియర్ సిటీజేన్స్ నాయకురాళ్లు విజయ లక్ష్మి,దేవేంద్రమ్మ, మంగమ్మ,,తదితరులు పాల్గొన్నారు.

# కెనాల్ వరద బాధితులకు నిత్యవసరకులు పంపిణీ



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జనవరి 13 :** తిమ్మాపూర్ మండల పరిధిలోని మన్నెం పల్లి గ్రామంలో ఆదివారం జరిగిన కెనాల్ వరద బాధితులకు స్థానిక ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ ఆదేశాను ప్రకారం 30 మంది కుటుంబాల పైచిలుకు ఒక్కొక్క కుటుంబానికి 10 కేజీల సన్న బియ్యం వన్ కేజీ ఆయిల్ వన్ కేజీ పెసరపప్పును బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ ఎల్ గౌడ్ ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రభుత్వం నుండి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో కంపెనీ కార్యక్రమం చేశారు.మరియు కాంగ్రెస్ బీసీ సెల్ ఎస్సీ సెల్ మైనారిటీ సెల్ వివిధ అనుబంధ శాఖల అధ్యక్షులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజల ప్రభుత్వం అని ఏ ఆపదనైనా తీర్చ గలుగుతుంది, బాధితులు అధైర్యపడ వద్దని భరోసా నింపి నిత్యవసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది. బుర్ర కనకయ్య గౌడ్ సుదగోని శ్రీనివాస్ పార్నందు దుర్గయ్య తాళ్లపల్లి కిరణ్ గౌడ్ జేజల సంపత్ గుంటి శ్రీనివాస్ పోట్ట శ్రీనివాస పోతుగంటి శ్రీనివాస్ తాళ్లపల్లి కొమురయ్య ఎండి జాఫర్ రావుల కృష్ణ గౌడ్ గుంటి మధుకర్ పా రునంది మల్లేశం పా రునంధి కిషన్ కొయ్యడ సమ్మయ్య గుంటి అయోధ్య గోదారి చరణ్ కుమార్ పార్నంది శివశంకర్ పార్నంది జగదీష్ వేముల అనిల్ వేముల దేవి సుధాగోని పర్శరాములు పార్నంది జ లపతి బూడిద పోచయ్య కోల కాని శేఖర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని బయటకు పంపడం అమానుషం



**చురకలు విలేకరి, ధర్మపురి, జనవరి 13 :** ఆరు గ్యారంటీల అమలుపై కరీంనగర్ జిల్లా సమీక్షా సమావేశంలో నిలదీసిన బీఆర్ఎస్ నాయకులు, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని సమావేశ మందిరం నుండి బయటకి పంపడం అమానుషమని, కాంగ్రెస్ పార్టీ నికృష్ట పాలనకు నిదర్శమని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అయ్యోరి రాజేశ్ కుమార్ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను బీఆర్ఎస్ శాసన సభ్యులుగా గుర్తించి మాట్లాడాలని అనడంతో కౌశిక్ రెడ్డి సంజయ్ కుమార్ ను మీరు ఏ పార్టీ అని అడగడం జరిగిందని, దానికే కౌశిక్ రెడ్డి బయటకు పంపడం దురదృష్టకరన్నామరు. అక్కడ ఉన్న ఏ మంత్రి కూడా తమ పార్టీ ఎమ్మెల్యే అని తెలుపలేదన్నారు. పోయిన పంట కాలంతో కలిపి రైతులకు బాకీ వున్నా ఎకరానికి 17,500 రూపాయల రైతు భరోసా ఇచ్చేవరకు రైతుల పక్షణ నిలపడి పోరాడతాన్నామరు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ లను నెరవేర్చకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు రాజకీయలు చేస్తుందని 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో తాము ప్రజల సంక్షేమం కోసం పనిచేసామని తెలిపారు.ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు ఆకుల రాజేశ్,నాయకులు స్తంభం కాడి మహేష్,సంగి శ్రీనివాస్,చిర్నేని నర్సయ్య, నక్క రాజేందర్, దుర్గం రవి తదితరులు పాల్గొన్నారు.

## కోనేరులోకి గోదావరి నీరు విడుదల



**చురకలు విలేకరి, ధర్మపురి, జనవరి 13 :** ధర్మపురిలో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నందున కొనేరు, చింతామణి చెరువును నింపితే సమీపంలోని బావులు,బోర్ లలో నీరు ఉంటుందని సమీప ప్రజలు ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరారు. వెంటనే స్పందించిన విప్ లక్ష్మణ్ కుమార్ మున్సిపల్ అధికారులను అదేశించగా గోదావరి నుండి కోనేరు, చింతామణి చెరువులోకి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ వెంటనే స్పందించి గోదావరిలో మోటర్ ను ఏర్పాటు చేసి సిబ్బంది సహకారంతో సోమవారం నీళ్లను కోనేరులోకి వదిలారు. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ సంగి సత్యమ్మ, వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, కాంగ్రెస్ నాయకులు సంగనభట్ల దినేష్,వేముల రాజేశ్, చిపిరిశెట్టి రాజేశ్,జక్కు రవీందర్,కాన్సిలర్ లు తరాల కార్తీక్, పురాణపు కీరణ్మయి,ఆనంతుల లక్ష్మణ్ గరిగే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోదా రంగనాయకుల కళ్యాణం



**చురకలు విలేకరి, మల్యాల, జనవరి 13 :** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో గోదా రంగనాయకుల కళ్యాణ మహోత్సవాన్ని అర్చకులు ఆలయ అధికారులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ధనుర్మాస ఉత్సవాల ముగింపులో భాగంగా గోదా రంగ నాయకుల ఉత్సవమూర్తులను యాగశాలకు తీసుకెళ్లి, ప్రత్యేక వేదికను సుందరంగా అలంకరించి గోదారంగ నాయకులను ప్రతిష్టించి మంగళ వాయిద్యాలు మేళతాళాలతో కళ్యాణ మహోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. కళ్యాణ అనంతరం గోదా రంగనాయకుల ఉత్సవమూర్తులను ఆలయ ప్రవేశం గావించారు.